క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



వినుకొండ(నూజెండ్ల): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఏడుగురికి రూ.10.15 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేదలను ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీ అనుమతులు ఉన్న వైద్యశాలల్లోనే చికిత్స చేయించుకోవాలని అన్నారు.

చిలకలూరిపేటలో..



చిలకలూరిపేట: జగనన్న పాలనలో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు చెప్పారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. మొత్తం రూ.2.36 లక్షల విలువైన చెక్కులను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యడ్లపాడు మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, నాయకులు రాచమంటి చింతారావు, కాట్రగడ్డ రామకృష్ణయ్య, గుత్తి సింగయ్య, మద్దూరి భాస్కరరెడ్డి, మానుకొండ విజయభాస్కరరెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి పాల్గొన్నారు.

చిరుమామిళ్లలో ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ

నాదెండ్ల: మండలంలోని చిరుమామిళ్లలో రూ.6 కోట్ల నిర్మించనున్న 30 పడకల ప్రభుత్వాస్పత్రికి గురువారం భూమి పూజ నిర్వహించనున్నట్లు సర్పంచి సింగారెడ్డి లక్ష్మీకోటిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, కేఎస్ లక్ష్మణరావు, ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ సభ్యుడు మస్తాన్‌రావు హాజరుకానున్నట్లు చెప్పారు.

రక్తదాన శిబిరం

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని శ్రీమతి గంగినేని కల్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్‌సీ సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. మొత్తం 31 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు జి.అంజయ్య, బీఆర్‌కే కిషోర్, బెల్లంకొండ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ సీతారామయ్య బదిలీ

శావల్యాపురం: ఎంపీడీఓ పి.సీతారామయ్య, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఎంపీడీవోకు అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో రామారావు ఉపాధి టీఏలు శ్రీనివాసగుప్తా, రోజా,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌లు నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు

- జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- పదవీ విరమణ చేసిన ఏఎస్పీ చంద్రశేఖర్‌కు సన్మానం

నరసరావుపేట: పోలీస్ అనే వాడు పదవిలో ఉన్నా లేకపోయినా పోలీసేనని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా అదనపు క్రైమ్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎస్‌కే చంద్రశేఖర్‌కు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఎస్పీ మాట్లాడుతూ చంద్రశేఖర్ సేవకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సేవా పతకం అవార్డుతో సత్కరించినట్లు చెప్పారు. నీతి నిజాయితీలతో పాటు క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా 35 ఏళ్ల పోలీసు విభాగంలో వివిధ రకాలైన ఉద్యోగాలు, తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించిన వ్యక్తి అని కొనియాడారు. ఎస్.కె.చంద్రశేఖర్ నుంచి ప్రతి పోలీస్ సిబ్బంది నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయని చెప్పారు. పదవీ విరమణ అంటే కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న చంద్రశేఖర్‌కు తనతో పాటు జిల్లా పోలీస్ విభాగం



పదవీ విరమణ చేసిన ఏఎస్పీ చంద్రశేఖర్‌తో పాటు భార్య, తల్లిని సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ పొందిన ఆఖరిరోజు కూడా తన ఉద్యోగ ధర్మాన్ని, కర్తవ్యాన్ని నిర్వహించడం ఒక్క పోలీసుకే సాధ్యమన్నారు. అనంతరం చంద్రశేఖర్, సతీమణి అన్నపూర్ణేశ్వరి, ఆయన తల్లి మంగమ్మను శాలువా కప్పి, పూల మాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ డి. రామచంద్రరాజు, డీఎస్పీలు కేవీ మహేష్, పల్లపురాజు, బి.ఆదినారాయణ, ట్రైనీ డీఎస్పీ జగదీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్న రోగులను పరామర్శించి ఆరోగ్యశ్రీ కింద జరుగుతున్న శస్త్రచికిత్సలు, భోజన వసతి, ఆసరా గురించి ఆరా తీశారు. హాస్పిటల్‌లో సౌకర్యాల కల్పనలో చొరవ చూపుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ రజాక్‌ను అభినందించారు. ఆరోగ్యశ్రీ కింద ఎక్కువ కేసులు నమోదయ్యేవిధంగా ఆరోగ్యమిత్రలు, టీమ్ లీడర్లకు జిల్లా కోఆర్డినేర్ డాక్టర్ చంద్రశేఖర్ సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమం



లో ఆరోగ్యమిత్రలు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు, టీమ్ లీడర్ ప్రశాంతి, ఆసుపత్రి సిబ్బంది చిరంజీవి, లక్ష్మీ, సాగర్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు

వినుకొండ(నూజెండ్ల): స్థానిక గంగా పార్వతీసమేత రామలింగేశ్వరస్వామి దేవస్థాన నిర్మాణ పనులను రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులు పి.పరమేశ్వరప్ప, స్టేట్ స్థాపతి మోహన్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయం ప్రాచీన సంపద అని, పునఃనిర్మాణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని శరవేగంగా జరిపించడం గొప్ప విషయమన్నారు. ఈ రామలింగేశ్వరస్వామి దేవస్థానం దేశంలోని భూమధ్యరేఖకు 90 డిగ్రీల కోణంలో ఉందని, ఇది చాలా విశేషమైనదిగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ కొల్లి హనుమం



తరావు, శివ, మోహన్, గంధం బాలిరెడ్డి, పులిపాటి రామారావు, ములకా రామతులసిరెడ్డి, జాజుల మాల్యాద్రి పాల్గొన్నారు.

పదిలో నూరుశాతం ఫలితాలు సాధించాలి

నాదెండ్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు విద్యార్థులు పోటీ పడాలని డెప్యూటీ డీఈఓ కె.వేణుగోపాలరావు చెప్పారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థులు కోలాటం, మాస్ డ్రిల్‌తో ఆయన్ను స్వాగతం పలికి ఆకట్టుకున్నారు. హెచ్ఎం కృష్ణానాయక్ మాట్లాడుతూ, ప్రస్తుతం పాఠశాలలో 950 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ ఏడాది కొన్ని పరిశ్రమలు మూతపడిన కారణంగా 200 మంది వలస కార్మికుల పిల్లలు వేరే ప్రాంతాలకు వెళ్ళిపోయారన్నారు.



కోలాటం ఆడిన విద్యార్థినులతో డెప్యూటీ డీఈఓ వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు

గత నాలుగేళ్ళుగా పాఠశాల పదో తరగతి వివరాలను వెల్లడించారు.

మద్యం కేసులో నిందితురాలి అరెస్ట్

నరసరావుపేట టౌన్: నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న కేసులో నిందితురాలిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార బుధవారం తెలిపారు. నకరికల్లు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్నా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. అక్కడ పది బాటిళ్ల అక్రమంగా మద్యం కలిగి ఉన్న వగ్గా జ్ఞానసుందరిని అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

హెచ్ఎం కృష్ణారావు సేవలు అభినందనీయం

శావల్యాపురం: విద్యా ప్రదాత ప్రధానోపాధ్యాయులు మద్దెల కృష్ణారావు సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి మద్దికుంట సాంబశివరావు అన్నారు. బుధవారం మండలంలోని బొందిలిపాలెం గ్రామం ఎంపీపీ స్కూలు ప్రధానోపాధ్యాయులు మద్దెల కృష్ణారావు పదవీ విరమణ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి చింతా విజయ్‌కుమార్, యూటీఎఫ్ నాయకులు ప్రేమకుమార్, డి.రవికుమార్, శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట రూరల్: అర్చకుల న్యాయమైన కోర్కెలు తీర్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరమళ్ల రాంబాబు కోరారు. కోటప్పకొండ శ్రీకృష్ణదేవరాయ అన్నదాన సత్రంలో బుధవారం ఆదిశైవ అర్చక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షుడు ఎం.రాంబాబు మాట్లాడుతూ సుమారు 60వేల మంది అర్చకులు సంఘంలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. రాజకీయ పార్టీలతో సంఘానికి సంబంధం లేదన్నారు. ఫిబ్రవరి 4వ తేదీన ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశం రామచంద్రాపురంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పత్తి అనిల్, కోశాధికారి కృష్ణకిశోర్, మామిళ్లపల్లి వెంకట్రావు, శివరామకృష్ణ, జిల్లా నాయకుడు ములకలూరు వెంకట్రావు, కె.ఉమ, బెల్లంకొండ సుబ్బారావు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ద్వారా మెరుగైన వైద్యసేవలు

బొల్లాపల్లి: మండలంలోని గుట్లపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వెల్లటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.కృష్ణానాయక్, వైద్యసిబ్బంది సచివాలయ పరిధిలో ఇంటింటికి తిరిగి వైద్యసేవలు అందించారు. దీర్ఘకాలిక వ్యాధులు, గర్భవతులు, బాలింతలు సుమారు 100మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 14 రకాల వైద్యపరీక్షలు నిర్వహించి 110 రకాల మందులను వివిధ రకాల వ్యాధులకు అందజేశారు.

ఓటర్ల జాబితాలో సవరణలకు అవకాశం



మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి వసంతబాబు

చిలకలూరిపేటటౌన్: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలను స్వీకరించి సరిచేయాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి జి.వసంతబాబు చెప్పారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నుంచి రవి శ్రీనివాసరావు, టీడీపీ నుంచి ఎం.మల్లిబాబు, జనసేన నుంచి షేక్ సుభాని, సీపీఎం నుంచి పి.కోటేశ్వరరావు, బీజేపీ నుంచి పి.బ్రహ్మానందం పాల్గొన్నారు.

సోమేపల్లి సాంబయ్యకు ఘన నివాళి

చిలకలూరిపేట: రైతు జనబాంధవుడు సోమేపల్లి సాంబయ్య అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ చెప్పారు. దివంగత మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య వర్ధంతి పురస్కరించుకొని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుతో కలసి పట్టణంలోని భాస్కర్‌సెంటర్‌లో ఉన్న సోమేపల్లి సాంబయ్య, దివంతగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజశేఖర్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, దేశాభివృద్ధిలో రైతు వెన్నుముక అని నమ్మి రైతాంగ సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ రైతులతో పాటు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి సోమేపల్లి ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. తొలుత బ్యాంకు కాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాంబశివనగర్, మండలంలోని తాతపూడిలో ఉన్న సాంబయ్య విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జెడ్పీటీసీ సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, కోడే సుధారాణి, ముక్తా శ్రీనివాసు, పార్టీ నాయకులు షేక్ గాలిబ్ షా, షేక్ అల్లీమియా, గేరా లింకన్, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, సయ్యద్ హిదాయతుల్లా, సాతులూరి కోటి, పంగులూరి వెంగళరాయుడు, పేర్ల శరత్ చంద్, గుంజి వీరాంజనేయులు, వైఎస్ కరిముల్లా పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖర్, రాజేష్‌నాయుడు

ఎంఈఓ ఆంజనేయులుకు సన్మానం

నాదెండ్ల: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఆంజనేయులు కృషి ఎనలేనిదని డెప్యూటీ డీఈఓ కె.వేణుగోపాలరావు పేర్కొన్నారు. నాదెండ్ల మండల ఎంఈఓ-1గా పనిచేస్తున్న ఇస్సారపు ఆంజనేయులు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. పార్వతీపరమేశ్వర కల్యాణ మండపంలో తోటి ఉపాధ్యాయులు, అధికారులు ఆయన్ను నూతన వస్త్రాలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమానికి ఎంఈవో-2 ఈమని కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ సభ్యురాలు కాట్రగడ్డ మస్తాన్‌రావు, తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు, ఎంపీడీఓ జాకీర్‌హుస్సేన్, రిటైర్డ్ ఎంఈఓ ఎంవీ సుబ్బారావు, సత్తెనపల్లి, రాజుపాలెం, వేమూరు, చిలకలూరిపేట, యడ్లపాడు ఎంఈఓలు ఎ.శ్రీనివాసరావు, శర్మ, రోజ్‌మేరీ, లక్ష్మి, ఎంజే నాగరత్నం, ఈతరం స్కూల్ డైరెక్టర్ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.



ఉద్యోగవిరమణ చేసిన ఎంఈఓ ఆంజనేయులు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

చిలకలూరిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం వంటిదని జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్ చెప్పారు. పట్టణంలోని రజక కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీకు చెందిన డాక్టర్ జి.నాగలక్ష్మి సాధారణ కేసులు, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ కృష్ణ చైతన్య ఎముకలు, కీళ్లకు సంబంధించిన కేసులు, డాక్టర్ బాగ్యమాల గర్భకోశ వ్యాధుల రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. మొత్తం 356 మంది రోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఎంఓ వెంకటేశ్వరరావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్‌సీహెచ్ నారాయణ పాల్గొన్నారు.

నరసరావుపేట: పట్టణంలోని ఐదో వార్డు సచివాలయం పరిధిలోని రంగా స్ట్రీట్‌లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరంలో 388 మందికి పరీక్షలు చేసి వారిలో 361మందికి ఉచితంగా మందులు అందజేశారు. బాబాపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జి.హర్షవర్ధనరెడ్డి పర్యవేక్షణలో జనరల్ మెడిసిన్ సేవలను డాక్టర్ ప్రత్యూష, జనరల్ సర్జన్ సేవలు డాక్టర్ షేక్ నజియా అందజేశారు.



రోగులకు ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్

ప్రకృతి వ్యవసాయంలో రైతులే శాస్త్రవేత్తలు

నరసరావుపేట రూరల్: ప్రకృతి వ్యవసాయంలో రైతులే శాస్త్రవేత్తలని ప్రకృతి వ్యవసాయం డీపీఎం కె.అమలకుమారి తెలిపారు. జిల్లాలోని రైతు శాస్త్రవేత్తలకు నాలుగు సంవత్సరాల రైతు శిక్షణ తరగతుల్లో భాగంగా రెండో సెమిస్టర్ కోర్స్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ రైతు శాస్త్రవేత్తల మొదటి సంవత్సరంలోని రెండు సెమిస్టర్లలో రైతుల సొంత పొలాల్లో వివిధ రకాల ప్రకృతి వ్యవసాయ మోడల్స్, సాఫ్ట్‌స్కిల్స్, అగ్రో ఏకాజి మాడ్యూల్స్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. టీపీపీ రమ్య, డీపీపీ బాషా, భవానీ రాజ్ పాల్గొన్నారు.



ఉద్యోగుల సేవలు అభినందనీయం

నరసరావుపేట రూరల్: ఉద్యోగులు నిబద్ధతతో పని చేస్తే తగిన గుర్తింపు వస్తుందని పల్నాడు జిల్లా సహకార శాఖ అధికారి యు.నాగ శ్రీనివాస్ అన్నారు. లింగంగుంట్ల కాలనీలోని డివిజినల్ సహకార శాఖ అధికారి కార్యాలయంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ విరమణ చేసిన వాసిరెడ్డి శ్రీనివాస్ సన్మాన కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీసీఏవో దేవిశెట్టి శ్రీనివాసరావు, రెహంతుల్లా, స్వర్ణా చినరామిరెడ్డి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.పి.డి.టాండన్, ఎంవీ నర్సయ్య, మహేష్, ప్యాక్స్ యూనియన్ అధ్యక్షుడు పొలిమేర వెంకటరెడ్డి, జి. శ్రీనివాసరావు, బుచ్చయ్య చౌదరి, ఎన్. సురేంద్రబాబు, వెంకటేశ్వర్లు, సేల్ ఆఫీసర్ సుజాత, రజిని, లక్ష్మీబాయి, పద్మ పాల్గొన్నారు.



వైభవంగా భావనారుషి కలశ మహోత్సవం

నాదెండ్ల: భద్రావతీ సమేత భావనారుషి కలశ మహోత్సవం బుధవారంతో ముగిశాయి. ఐదురోజుల పాటూ నిర్వహించిన వేడుకల్లో భాగంగా తొలిరోజు కలశానికి శివాలయం వద్ద జలాభిషేకం నిర్వహించి అనంతరం సంప్రదాయబద్ధ మేళతాళాలతో పద్మశాలీయ వీధిలో వేసిన చలువ పందిరిలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. రాత్రి పద్మశాలీయ మహిళలు ముూకుళ్లలో ఒత్తులు వేసుకుని దీపారాధన చేశారు. ప్రత్యేక వాహనంలో స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం7 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు అర్ధరాత్రి వరకూ కొనసాగింది. మహిళలు కోలాట ప్రదర్శన చేశారు. ఆకాశదీపాన్ని వదిలారు. సమారాధన నిర్వహించారు. భారీ అన్నదానం చేశారు. కార్యక్రమాలను పద్మశాలీయ బృహత్తరసేవా సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు

బొల్లాపల్లి: వృత్తిపై అంకితభావంతో పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని ఇన్‌చార్జి ఎంఈవో -1 సయ్యద్ జఫ్రుల్లా కొనియాడారు. మండలంలోని పమిడిపాడు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన వాసిమల్ల రత్నబాబ్‌ను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు గతంలో నందిగాం, క్రోసూరు, ప్రత్తిపాడు, గారపాడు తదితర ప్రాంతాల్లోని పాఠశాలల్లో పనిచేసి పమిడిపాడులో పదవీవిరమణ పొందారన్నారు.